క్లుప్తంగా

నేడు మండల స్థాయి సీఎం కప్ పోటీలు

మరికల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మండల స్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ స్థాయిలో ఈ నెల 7, 8న నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో ప్రతిభ చాటి పోటీలకు ఎంపికై న క్రీడాకారులు హాజరు కావాలని సూచించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



కృష్ణా: మండలంలోని కస్తుర్బా పాఠశాలను గురువారం ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సుదర్శన్‌రావు ఆకస్మింగా తనిఖీ చేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. మెనూప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని, పరిసరాలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం కేజీబీవీ ఉద్యోగులకు అకాడమిక్ సంబంధించిన సలహాలు, సూచనలు అందించారు. ఆయనతోపాటు ఎంఈఓ నిజాముద్దీన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కస్తుర్బా పాఠశాల తనిఖీ



మాగనూర్: మండల కేంద్రంలోని నల్లగట్టు సమీపంలో ఉన్న కస్తుర్బాగాంధీ బాలిక పాఠశాలను గురువారం ఇన్‌చార్జి ఎంఈఓ అనిల్‌గౌడ్ తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ.. మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు వెళ్లిన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలను తనిఖీచేసినట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్‌ఓ రాధికకు సూచించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు.

జాతరకు ఆర్టీసీ బస్సు నడిపించాలి

మరికల్: ధన్వాడ మండలం గున్ముక్లలో నిర్వహించే కడపరాయుడి జాతరకు ఆర్టీసీ బస్సును నడిపించాలని గ్రామస్తులు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. జాతరకు చుట్టూ పక్కల మండలాల నుంచే కాకుండా ఇతర పట్టణాలను నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారన్నారు. భక్తుల సౌకర్యార్థం కోసం పేట ఆర్టీసీ డిపోనుంచి మరికల్ మీదుగా గున్ముక్లకు రెండురోజుల పాటు బస్సును నడిపించేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఈ నెల 16వరకు ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలు

కోస్గిరూరల్: ఓపెన్ పది, ఇంటర్మీడియట్‌లలో ప్రవేశాలు ఈ నెల 16వరకు పొడగించారని గుండుమాల్ ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14సంవత్సరాలు నిండిన వారు ఓపెన్ పదిలో, పదోతరగతి పాస్ అయిన వారు ఇంటర్‌లో ప్రవేశం పొందొచ్చని తెలిపారు. వివరాలకు 9618317850నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మోహన్



కోస్గి: జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని లోదిపూర్‌కు చెందిన మోహన్ ఎన్నికయ్యాడు. ఎన్నికైన మోహన్‌ను గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడికి అభినందనలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాయప్ప, సాయప్ప తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కృష్ణా: మండలంలోని హిందుపూర్‌లో కస్తుర్బా బాలికల పాఠశాలలో అతిథి పీఈటీ పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఎస్‌ఓ షాలిని గురువారం ఒక ప్రకటనలో కోరారు. అందుకుగాను బీఈడీ పూర్తి చేసి, జిల్లాకు చెందిన మహిళలు ఉండాలని అన్నారు. దరఖాస్తుకు ఈ నెల 13 నుంచి 16వరకు అవకాశం ఉందన్నారు.



మాగనూర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీఓ రహ్మతుద్దీన్



మరికల్‌లో మాట్లాడుతున్న ఎంపీడీఓ కొండన్న



మద్దూర్‌లో పోలింగ్ స్టేషన్ల సమీక్షలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

పోలింగ్ కేంద్రాలపై అవగాహన

కోస్గి: పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీధర్, తహసీల్దార్ శ్రీనివాసులు అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఏర్పాటుచేసిన పోలింగ్‌స్టేషన్ల లోకేషన్‌కు సంబంధించి అభ్యంతరాల స్వీకరణకోసం ఈ సమావేశం ఏర్పాటుచేసినట్లు ఎంపీడీఓ శ్రీధర్ తెలిపారు. సమావేశం పూర్తివివరాలను ఉన్నత అధికారులు అందజేస్తామన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, రఘువర్ధన్‌రెడ్డి, డీకే రాములు, అంజద్, సుధాకర్ గౌడ్, రహీం తదితరులు పాల్గొన్నారు.



కోస్గిలో అఖిల పక్ష నాయకులతో మండల అధికారులు

పోలింగ్ స్టేషన్ల అభ్యంతరాలపై సమావేశం

మరికల్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నోటీస్ బోర్డులపై ప్రదర్శించిన పోలింగ్ స్టేషన్లపైఏమైనా అభ్యంతరాలు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని ఎంపీడీఓ కొండన్న అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో అఖిలపక్షం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. ఆయా గ్రామాల్లో పోలింగ్‌స్టేషన్ల మార్పులపై రాజకీయ పార్టీల నాయకులు అభ్యంతరాలను అధికారులకు తెలియజేయగా వాటిని సరిచేసి మరోసారి పంచాయితీ కార్యాలయం నోటీస్ బోర్డుపై ప్రకటన వేస్తామని ఎంపీడీఓ కొండన్న తెలిపారు.

మద్దూరు: పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లో ఉండే ప్రభుత్వ భవనాల్లోనే పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని రాజకీయ పార్టీల నాయకులు సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలంలో 49 జీపీలో 420పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ రామన్న, సూపరింటెండెంట్ కృష్ణారావు, నర్సింహ, బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపాల్, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాగనూర్: రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రహ్మతుద్దీన్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌గౌడ్, ఎల్లాగౌడ్, నారాయణ, పి.ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



మాగనూర్‌లో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

మాగనూర్: చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించడానికి కృషి చేయాలని ఎంపీడీఓ రహ్మతుద్దీన్, ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు.. మండల స్థాయిలో పోటీలు నిర్వహించడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆకర్శితులు కావడానికి అవకాశాలు ఉంటాయన్నారు. క్రీడలు శారీరక ధృడత్వాన్ని, మానసికోల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ మెమోంటోను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ అనిల్ గౌడ్, హెచ్‌ఎం మురళీధర్‌రెడ్డి, నాయకులు రాజు, ఆనంద్‌గౌడ్, వేణుగౌడ్, దండు ఆనంద్, వాకిటి అచ్యుత్, రిటైర్డ్ పీఈటీ గోపాలం, పీడీ రాకేష్‌శర్మ, వాకిటి శ్రీనివాసులు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ధరణి సేవలు తాత్కాలికంగా నిలిపివేత

కోస్గి: ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నందున ఈ నెల 12న సాయంత్రం 5గంటల నుంచి 16వరకు ధరణి సేవలు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని తహసీల్దార్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు రోజులపాటు ధరణికి సంబంధించిన లావాదేవీలు నిలిచి పోతాయని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. అప్‌గ్రేడ్ ప్రక్రియ ముగిసిన వెంటనే ధరణి సేవలు యధావిధిగా అందుబాటులో ఉంటాయన్నారు.

మహాసభల వాల్‌పోస్టర్ విడుదల



నారాయణపేట రూరల్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 23నుంచి మూడురోజులపాటు సిద్దిపేటలో జరిగే రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు గురువారం విడుదల చేశారు. స్థానిక శ్రీ సాయి జూనియర్ కళాశాలలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించి విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. రాష్ట్ర మహాసభలో ప్రస్తావించి పరిష్కార మార్గాలు, ఉద్యమ కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు జిల్లాలోని విద్యార్థులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇంతియాజ్, నరేష్, చరణ్ రెడ్డి, నవీన్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

మక్తల్: శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఉత్సవాలు శుక్రవారం నుంచి నిర్వహిస్తున్న సందర్భంగా ఏర్పాట్లను మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి గురువారం పరిశీలించారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ పరిసర ప్రాంతాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రకాంత్‌గౌడ్, ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డి, ఈఓ శ్యాంసుందర్‌చారి, అశోక్‌గౌడ్, అంజన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

అయ్యప్పస్వామి పుస్తకాల ఆవిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అయ్యప్పస్వాములు

నారాయణపేట రూరల్: అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల బీమయ్య రూపొందించిన అయ్యప్ప స్వామి వారి శరణ ఘోష పుస్తకాలకు పూజలు నిర్వహించి గురువారం శబరి పీఠం సన్నిధానంలో ఆవిష్కరించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు ఉచితంగా పంపిణీ చేయడంతో స్వాములు గురుస్వామి ప్రత్యేకంగా అభినందించారు. 41రోజులపాటు అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు పూజవిధానంతో పాటు దీక్షకాలం దినచర్యలో ఏ విధంగా ఉండాలో తెలిపేందుకు ఈ శరణఘోష పుస్తకం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో గురు స్వాములు వెంకటేష్, బాలాజీ కన్నయ్య, బాబు, రాజు, బీమప్ప, బాలు, శంకర్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం

ఊట్కూరు: మండలంలోని పులిమామిడిలో గురువారం ముస్లిం యువకుడు మొల్ల బాబు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేపట్టారు. అయ్యప్పస్వాముల పూజ అనంతరం యువకుడు సొంత ఖర్చులతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆ యువకుడిని అయ్యప్పస్వాములు శాల్వాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు రాజు, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

నారాయణపేట రూరల్: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతతో తయారు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోనీ గ్రౌండ్ హై స్కూల్ మధ్యాహ్న భోజనంలో పురుగులు, రాళ్లు వచ్చాయనే ఆరోపణతో అక్కడికి వెళ్లి వాగ్వాదానికి దిగారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజాపాలనలో పురుగుల భోజనం అందిస్తున్నారని విమర్శించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పార్వతి, సాగర్, విష్ణు, రేణుక, అంజి, వైశాలి, నర్సింహా పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న నాయకులు

తహసీల్దార్‌కు సమ్మె నోటీస్ అందజేత

మద్దూరు: సమగ్ర శిక్ష ఉద్యోగులు గురువారం డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. వారు మాట్లాడుతూ.. 20ఏళ్లుగా ఎమ్మార్సీ, సీఆర్సీ, కేజీబీవీ, ఉన్నత పాఠశాలల్లో కాంట్రాక్టు సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్నామని, చాలి చాలనీ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేసి పే స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న తమ సమస్య నేరవేరకపోవడంతో నేటినుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌరమ్మ, రాధిక పాల్గొన్నారు.



ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు



కృష్ణా: మండంలోని కున్సీ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎం రామేశ్వరి ఆరోగ్య ఉపకేంద్రంలో నిరంతరం ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ప్రధానంగా నులి పురుగుల నివారణకు, డ్రైడే, ఫ్రైడే, ఆరోగ్య సమస్యలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శివరాజ్, ఉపాధ్యాయులు పద్మలత దేవి, అనిత, అశోక్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



ధన్వాడ: మండలంలోని మంత్రోనిపల్లిలో ఉన్న ఊర చెరువును కొందరు కబ్జాచేసి సాగుచేసేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు మండల కేంద్రంలోని తహసీల్దార్ సింధుజకు గురువారం వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో వెంకటస్వామి, బాలరాజు, అనంతయ్య, నగయ్య, చిన్ననారాయణ, గోపాల్, తిమ్మయ్య, కృష్ణయ్య, ఆంజనేయులు, అంజప్ప ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రాము

మరికల్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్‌ఐ ఎం. రాము అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మణికంఠ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు, అధ్యాపకులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తప్పుడు మార్గంలో వెళ్లి జీవితం నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. బాల్య వివాహాలు చేసుకోవడంతో జరిగే అనర్థాలను వివరించారు. అలాగే సైబర్ నేరాలతోపాటు డ్రగ్స్, గంజాయి, చోరీలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుదాం

ఊట్కూరు: భారతీయ సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుదామని ఆదిత్య పరాశ్రీస్వామి, పంచమ సిద్ధలింగస్వామి అన్నారు. గురువారం మండలంలోని గోశాల ఆంజనేయస్వామి ఆలయంలో నవగ్రహాలు, గణపతి, శివలింగం తదితర విగ్రహాలు వైభవంగా ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టారు. వారు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాల ప్రదర్శనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్సిన అవసరం ఉందన్నారు. అధ్యాత్మిక చింతనతో మానసిక శాంతి వస్తుందని, ఎదుగుదల కలుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శివలింగం, నవగ్రహాలు, గణపతి, నాగులు దేవతామూర్తులను వేదపండితుల చేత ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, నిడుగుర్తి చంద్రప్ప, దేవరి మల్లప్ప, లక్ష్మారెడ్డి, రాజుల ఆశిరెడ్డి, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, భాస్కర్, జనార్ధన్‌రెడ్డి, అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఠాధిపతులు

ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పంపిణీ

కోస్గి రూరల్: హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ మేరకు.. ఎంఈఓ శంకర్‌నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే పేదవిద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా అల్పాహారం అందించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, బెజ్జు రాములు ఉపాధ్యాయలు తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో కలిసిభోజనం చేస్తున్న ఎంఈఓ శంకర్‌నాయక్ తదితరులు

పాదయాత్రగా వల్లభపురానికి తరలిన భక్తులు



మక్తల్: దత్త జయంతిని పురస్కరించుకుని స్వాములు గురువారం పట్టనంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన స్వాములు వల్లభపూరం గ్రామానికి పాదయాత్రగా తరలి వెళ్లారు. ఈ నెల 15న దత్త జయంతి సందర్భంగా వల్లభాపురం గ్రామానికి భజనలు చేసుకుంటు తరలి వెళ్లారు. కార్యక్రమంలో దత్తప్ప, చక్రధర్, నాగేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి గణిత పరీక్షలో ప్రతిభ



దామరగిద్ద: మండలంలోని మొగుల్‌మడ్క గ్రామానికి చెందిన విద్యార్థి జిల్లా స్థాయి గణిత పరీక్షల్లో ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా కేంద్రంలోని నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని డి. శిరిషా ప్రథమ స్థానంలో నిలిచింది. కాగా గురువారం పాఠశాల జీహెచ్‌ఎం కృష్ణారెడ్డి సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

దామరగిద్ద: ఈ నెల 17న హైదరాబాద్ ధర్నా చౌక్‌లో నిర్వహించనున్న ధర్మ గ్రహ దీక్షను విజయవంతం చేయాలని తపస్ నాయకులు గుంపు బాల్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో భోజన విరామ సమయంలో ధర్మగ్రహ దీక్ష వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని నాలుగు డీఏలు, పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, అంబరీస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలి

నర్వ: సమగ్రశిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం పే స్కేల్‌ను అందించాలని వారు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 12 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని వారన్నారు. అనంతరం తహసీల్దార్ మల్లారెడ్డి, ఎంఈఓ రామకృష్ణకు సమస్యతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది, నర్సింహులు, రాంరెడ్డి, స్వప్న, భాగ్యమ్మ పాల్గొన్నారు.

వలంటీర్ ఏర్పాటుకు వేతనం విరాళం



నర్వ: మండలంలోని రాయికోడ్ పాఠశాలలో వలంటీర్‌ను ఏర్పాటు చేసేందుకు బీజేపీ నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి గురువారం విరాళం అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఏడాదిపాటు వేతనం రూ. 40 వేలు విరాళం ఇచ్చారు. విద్యాభివృద్ధికి తనవంత సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. అనంతరం ఆయనకు ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో సన్మానించారు.

చిరుత దాడిలో దూడ మృతి

దామరగిద్ద: మండల కేంద్రంలోని గిద్దగుట్ట శ్మశాన వాటిక సమీపంలో రైతు కోడ్లి సిద్దన్న పొలంలోని పశువుల పాకలో కట్టేసిన దూడపై బుధవారం రాత్రి చిరుత దాడి చేసి చంపేసింది. ఉదయం రైతు పశువుల పాకకు వెళ్లగా.. దూడ మృతదేహాన్ని చూసి వాపోయారు. ఫారెస్ట్ సెక్షన్ అధికారి లక్ష్మణ్‌కు విషయాన్ని తెలియజేయడంతో వారు ఘటన స్థలాన్ని పరిశీలించారు. దూడపై చిరుత దాడి చేసిందని, దాన్ని పట్టుకునేందుకు బోన్ ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.